GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 12-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

- కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: పరిగి నియోజకవర్గంలోని గండీడ్ మండలం చెన్నాయపల్లి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని మాలగుడిసెలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తన అనుచరులతో శనివారం కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామని, పార్టీ నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారు తెలిపారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి పేదలను విస్మరించిందని ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని గొప్పలు చెప్పి మోసం చేసిందని,ఇప్పుడు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని వారు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాల పెద్ద అంజిలయ్య,చిన్న అంజిలయ్య, మాల రమేష్,మాల సురేష్,మాల కృష్ణ,కర్నె వెంకటయ్య,కర్నె రమేష్,బాధురి.వెంకటయ్య, గిరిమోని మొగులయ్య, సుమారు 50 మంది నాయకులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.



## పప్పుధాన్యాల్లో ఆత్మ నిర్భరత అవగాహన సమావేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్.



# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మాల్ మార్కెట్..!

- పట్టించుకోని మార్కెట్ కమిటీ, అధికారులు..!
- మందు, చిందు, విందులకు మార్కెట్ ఆధారం.
- ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం.. మురికిమయం.
- మల మూత్ర విసర్జనలు, అంతులేని దోమలు ఈగలతో ఇబ్బందులు..
- చీకటి ముసుగులో యువత వీరంగం.. దూమపానాలతో మార్కెట్ దుమారం..
- పెచ్చులూడిన మార్కెట్ కార్యాలయం..మీదపడి నెత్తి పగిలే అవకాశం.
- విచ్చలవిడి తనానికి నిఘా కరువు.. అడ్డుపడకపోతే ఆగమే..!?



నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది మాల్ మార్కెట్.. మందు, విందు వినోదంతో పాటు పలు రకాల సెటిల్మెంట్ దందాలు, ఇల్లీగల్ పనులకు మూలంగా మారింది మాల్ మార్కెట్ ప్రాంగణం. చీకటి పడితే చాలు ఆకతాయిల అల్లర్లతో, సిగరేట్ దమ్ములతో మార్కెట్ మొత్తం హోరెత్తిపోతుందంటున్నారు స్థానికులు..! భూత్ బంగ్లా పరిసర ప్రాంతంలా ఉండే మాల్ మార్కెట్, కొంతమంది గ్యాంగ్ కు ఆధారంగా నిలుస్తుందని ప్రచారం. కొంతమంది చట్టవిరుద్ధమైన పనులు చేస్తున్నారని, టైంపాస్ కోసం గుంపులుగా చేరి, రాత్రి సమయాలలో జాగారం చేస్తున్నారని వినికిడి..



# కిరాణా షాపులు హొటళ్లు దుకాణ సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



వ్యాపార సంస్థల యజమానులకు వినతి పత్రాలను అందించిన పోలీసులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** కిరాణా షాపులలో హొటళ్లు దుకాణ సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కుల్కచెర్ల పోలీస్ స్టేషన్,పరిగి సర్కిల్, వికారాబాద్ జిల్లా వారి సూచనల మేరకు కుల్కచర్ల చౌడపూర్ మండల కేంద్రాల్లో శనివారం వ్యాపార సంస్థల యజమానులకు పోలీసులు నోటీసులు అందించారు. ఎప్పుడు రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకొని నేరాలను నిరోధించుట కొరకు దర్యాప్తును బలోపేతం చేయుటలో భాగంగా, ప్రతి వ్యాపార స్థావరంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.కిరాణా షాపులు, మెడికల్ షాపులు, హార్డ్‌వేర్ దుకాణాలు, బేకరీలు, పెట్రోల్ బంకులు, బార్లు, బ్యాంకులు ఇతర వాణిజ్య సంస్థలు సీసీటీవీలు ఏర్పాటు విషయంలో పలు సూచనలు చేశారు.దుకాణం లోపలి భాగంలో కానీ ప్రవేశ ద్వారం, కౌంటర్, నిల్వ గదులు, కస్టమర్ ప్రాంతంలో దుకాణం వెలుపలి భాగంలో రోడ్డుపై దృశ్యం, పార్కింగ్ ప్రదేశం చుట్టుపక్కల ప్రాంతం కవర్ అయ్యేటట్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాలు ఇతర నేరాలను నివారించడమే కాకుండా నేరస్థులను గుర్తించడంలో సులభతరం అవుతుందని బారు సూచించారు.

**పోలీసుల యొక్క చట్టపరమైన నిబంధనలు:**

భారతీయ నాగరిక సురక్షా సన్హిత 2023 లోని సెక్షన్ 144 ప్రకారం, ప్రజా భద్రత దృష్ట్యా పోలీసు అధికారులు అవసరమైన నిరోధక ఆదేశాలు జారీ చేయవచ్చు. తెలంగాణ పోలీస్ చట్టం, 2013 (సెక్షన్ 30) ప్రకారం, ప్రజలు అలాగే వ్యాపార యజమానులు పోలీస్ శాఖ ఇచ్చే భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలి. తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ (మేజర్స్) ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2013 ప్రకారం, కొన్ని స్థావరాలు సీసీటీవీలు ఏర్పాటు చేసి,కనీసం 30 రోజులపాటు వీడియో ఫుటేజ్‌ను భద్రపరచాలి. పై నిబంధనలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉందని,ప్రతీ వ్యాపార యజమాని ఈ నోటీసు జారీ అయిన 15 రోజుల్లోపు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, కుల్కచెర్ల పోలీస్ స్టేషన్‌కు అమలు నివేదిక సమర్పించాలని,పోలీస్ అధికారులు కాలానుగుణంగా తనిఖీలు నిర్వహిస్తారు ప్రజల భద్రత కోసం మీ సహకారం అత్యంత అవసరం. భద్రమైన ప్రశాంతమైన కుల్కచెర్ల చౌడపూర్ మండలాన్ని నిర్మించడంలో అందరూ భాగస్వాములు కావాలని పోలీసులు తెలిపారు.

# పప్పుధాన్యాల్లో ఆత్మ నిర్భరత అవగాహన సమావేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్.

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలోని రైతు వేదికలో “పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత అంశంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలకమైన స్థానం కలిగి ఉందని,ముఖ్యంగా పప్పుధాన్యాల ఉత్పత్తిలో రైతులు ఆత్మనిర్భరులుగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉత్పత్తి పెంపుతో పాటు మార్కెటింగ్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని సూచించారు.అలాగే పప్పుధాన్యాల పంటలకు మార్కెట్ విలువ పెరగాలంటే సమయానికి విత్తనాలు, సరైన నిల్వ సదుపాయాలు, రైతు సమూహాల మధ్య సమన్వయం అత్యంత అవసరం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు పంటలపై అవగాహన పెంచుకొని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలతో పంటలకు సరైన సమయంలో ఎరువులు మందులు వాడడం ద్వారా ఉత్పత్తిని పెంచి ఎక్కువ లాభాలు పొందవచ్చని ఎమ్మెల్యే సూచించారు.అలాగే వ్యవసాయ శాఖ అధికారులు కూడా గ్రామాల్లోకి వెళ్లి రైతులకు పండించే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సమూహాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మాల్ మార్కెట్..!

మాల్ మార్కెట్ ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో, కుళ్ళిన కూరగాయల కుప్పలతో, ఈగలు దోమలతో పరిసర ప్రాంతాలు వికృత రూపం దాలుస్తుందంటున్నారు.. ప్లాస్టిక్ కవర్లు, బస్తాలు ఎక్కడ చూసినా దర్శనమిస్తున్నాయి. మల మూత్ర విసర్జనలు, ఎక్కడ పడితే అక్కడ చెయ్యడంతో అక్కడక్కడా దుర్వాసనలు వెదజల్లుతున్నాయని అంటున్నారు. ఇంత జరుగుతున్నా మార్కెట్ కమిటీ, అధికారుల, పట్టింపు లేకపోవడంతో మాల్ మార్కెట్ మలినమైపోతుందంటున్నారు ప్రజలు. పరిసర ప్రాంతాలే కాదు, కార్యాలయం పరిస్థితి కూడా గోరంగా ఉందంటున్నారు చూపరులు. పై కప్పు పెచ్చులూడి నెత్తి పగిలే పరిస్థితి కనపడుతుంది. శిధిలావ్యస్థలో ఉన్న కార్యాలయం, నిండు నిర్లక్ష్యానికి నాంది పలుకుతుంది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని, మాల్ మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెడుతూ, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి చెక్ పెట్టాలని, కొత్త బిల్డింగ్ నిర్మాణం చేపట్టి అభివృద్ధికై ప్రణాళికలు వెయ్యాలని ప్రజలు కోరుతున్నారు..

# అన్ని పార్టీలు యువతకు రాజకీయ రంగంలో అవకాశం కల్పించాలి.



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** నేటి రాజకీయా రంగంలో అన్ని పార్టీలు యువతకు అవకాశం కల్పించాలని అప్పుడే దేశం రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తాయని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఊరకొండ సత్తయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు బూరకొండ సత్తయ్య శనివారం మీడియా ప్రకటనలో మాట్లాడుతూ రాజకీయ రంగంలో అడుగులు వేయడానికి ప్రతి గ్రామం తరపున యువకులు ముందుకు రావడం జరుగుతుందని, అన్ని రాజకీయ పార్టీలు యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుల్కచర్ల గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే పుట్టిన గడ్డకు మేలు చేసి,గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి సర్పంచి అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నేటి యువత సద్వినియోగపరుచుకొని రాజకీయ రంగంలోకి రావాలని పిలుపునిచ్చారు. చట్ట సభల్లో జరుగుతున్న అవినీతి రాజకీయాలకు అంతం పలకాలి అంటే ప్రతి ఒక్క పార్టీ యువతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.గ్రామ ప్రజలు ఒకసారి సర్పంచ్ అభ్యర్థిగా నాకు అవకాశం ఇస్తే కుల్కచర్ల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తానని అన్నారు.భారతదేశాన్ని సరిహద్దుల్లో కాపాడడానికి 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల యువకులు సైనిక దళంలో పాల్గొని దేశానికి రక్షణ కల్పిస్తున్నారు. అలాంటప్పుడు నేటి యువతకు రాజకీయ రంగంలో ఒక అవకాశం కల్పిస్తే గ్రామాలు అన్నీ అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కాబట్టి ప్రతి రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో నేటి యువతకు అవకాశం ఇవ్వాలి.నేను పుట్టిన గడ్డకు నా గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని గ్రామ ప్రజలు నాకు కల్పించి ఒక్కసారి ఆశీర్వదించి నన్ను సర్పంచ్ అభ్యర్థిగా ఒక అవకాశం ఇస్తే వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

## భవన నిర్మాణ కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా రాధారాపు మల్లేశం ఎన్నిక



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ సి డబ్ల్యు ఎఫ్ ఐ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వలిగొండ మండలం మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం ఎన్నికయ్యారు, అక్టోబర్ 8,9 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ 4 వ రాష్ట్ర మహాసభలు జరిగాయి,ఈ మహాసభల్లో మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు ఆయన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలను నిర్మించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు,వెల్ఫేర్ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే జీవో12 ను సవరించి బోర్డు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని 1996 కేంద్ర చట్టం 1998 చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను రక్షించాలని డిమాండ్ చేశారు. భవన మరియు ఇతర నిర్మాణరంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని పని ప్రదేశంలో మహిళా కార్మికులపై జరుగుతున్న దాడులు అరికట్టి రక్షణ కల్పించాలని కోరారు, వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపైన సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో మండలంలో భవన నిర్మాణకార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు.

## ప్రజలకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యం: రాజు ఆచార్య

**మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం**




**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమని ప్రముఖ సైకాలజిస్ట్ రాజు ఆచార్య పేర్కొన్నారు. ప్రపంచ మానసిక వారోత్సవాల సందర్భంగా ఇండియన్ సైకాలజిస్ట్ సొసైటీ తెలంగాణ ఆధ్వర్యంలో నేరెడ్ మెట్ లోని నెస్ట్ రిహాబిలేషన్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్ రాజు ఆచార్య, గురు మాధవ్, జి.వాణి రాంజీ, నేరేడ్ మెట్ ఎస్‌ఐ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆల్కహాల్, గుట్కా, సిగరెట్, గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించడం వల్ల శరీరంలో కలిగే అనారోగ్యకరమైన మార్పులు మరియు మానసిక సమస్యల గురించి వివరించారు. సరైన కౌన్సిలింగ్ మరియు చికిత్సల ద్వారా ఈ మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా మాన్పించి, వాటి ద్వారా శరీరంలో కలిగే ప్రతికూల మార్పులను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు నిపుణులైన సైకాలజిస్టులు, కౌన్సిలర్ల సహాయం తీసుకోవాలని సూచించారు. ఇండియన్ సైకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నెస్ట్ రిహాబిలేషన్ సెంటర్ ఫౌండర్ ఎంఎస్ మూర్తి, డైరెక్టర్ ప్రసూన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం మరియు వ్యసన విముక్తి కోసం తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది, చికిత్స పొందుతున్న వారు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభయ ఫౌండేషన్ ఆధ్వర్యం లో కుట్టు మిషన్ల పంపిణీ

- మహిళా సాధికారత పెంపొందించుకోవాలి
- కాళోజీ గ్రంథాలయ అధ్యక్షులు %-%అందోజు నాగభూషణము




**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం కాళోజీ గ్రంథాలయ ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచందర్ స్వామీజీ వారి సహకారంతో మహిళలకు సబ్సిడీ కింద 3500/- రూపాయలకుఒక్కరికీ చొప్పున 28 మంది మహిళలకు విద్య కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజాకవి కాళోజీ గ్రంథాలయ అధ్యక్షులు అందోజు నాగభూషణము మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్ నేర్చుకుని మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. అంతే కాకుండా మహిళలకి ప్రేమ ,సహనం త్యాగం అనేమూడు గుణాలు కలిగి ఉంటారని, వారు ఆర్థికంగా,రాజకీయంగా,సాంఘీకంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు అవుతుందని అన్నారు . ఈ సందర్భంగా శిక్షకురాలు పద్మ మాట్లాడుతూ గ్రంథాలయ ప్రాంగణం లో కుట్టు శిక్షణ కు అనుమతి ఇచ్చినందుకు గ్రంథాలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి లోడే నరేష్ ,కోశాధికారి, లోడే యాదయ్య, గౌరవ సలహాదారులు బొంగు బుచ్చయ్య, ఉపాధ్యక్షులు ఎదటి తిరుమలేశ, గద్దం యాదయ్య, ఎం.డి హైమద్ ,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ రమేష్ క్లినిక్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్సీ సత్యం,డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ రమేష్ స్పెషాలిటీ క్లినిక్ ఆసుపత్రిని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ లు మాజీ ప్రజాప్రతినిధులు ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రమేష్ కుటుంబసభ్యులతో కలిసి పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు రమేష్ స్పెషాలిటీ క్లినిక్ సదుపాయాలను ఉపయోగించుకోవాలని కోరారు.డాక్టర్లు డాక్టర్ యశ్వంత్ చౌదరి,డాక్టర్ యామిని ,డాక్టర్ మనోజ్ఞ,లాబ్ టెక్నీషియన్ వెంకట్,అబ్బనబోయిన మల్లయ్య,మేకల రామస్వామి,కర్నాటి స్వామి యాదవ్,డాక్టర్ తోట నరసింహా చారి,పాలకూరి నరసింహ గౌడ్,మిరియాల వెంకటేశ్వర్లు,చాపల శ్రీను,సురిగి చలపతి,పగిల్ల బిక్షం,పాల్వాయి జితేందర్ రెడ్డి,అబ్బనగోని బాలకృష్ణ,ఆరేళ్ల సైదులు వివిధ పార్టీల నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు..

## దశబ్దాలుగా బీసీలకు ద్రోహం !

- బీసీలారా! ఇకనైనా ఏకమవుదాం!బీసీల ఐక్యతను చాటుదాం !!
- మ్యాడ శ్రీనివాస్ పటేల్ (మున్నూరుకాపు) యూత్ అధ్యక్షుడు బీర్పూర్ మండలం)..



**(క్రైమ్ మిర్రర్)జగిత్యాల జిల్లా బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 9 పైన హైకోర్టులో స్టే విధించడం మన బీసీలకు తీవ్ర అన్యాయం అని రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో రిజర్వేషన్ బిల్లు పై ప్రక్రియ జరుపకుండా రెండేళ్లగా నాటకాలు ఆడి కోర్టులో నిలబడని జీవో తీసుకొచ్చి బీసీ వర్గాల ప్రజలకు నోటికాడి ముద్దను లాగేసారని రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వల్లే తమకు అన్యాయం జరిగిందని విమర్శించారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే కాంగ్రెస్ జాతీయ నేతలతో ఢిల్లీ వేదికగా కొట్లాడి 42%బీసీ రిజర్వేషన్ బిల్లు అధికారికంగా అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అలాగే తెలంగాణ లోని బీసీ సమాజం ఇప్పటికైనా ఏకతాటిపైకి వచ్చి మన హక్కుల కోసం ఉద్యమించకపోతే మన భవిష్యత్తు మన ముందు తరాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని బీసీలపై చిన్న చూపు చూస్తు బీసీలను అనుగాదొక్కాలని చూస్తున్న అగ్రకుల నాయకత్వంపై తిరుగుబాటు చేయాలని అప్పుడే మన రాజ్యాధికారం మన హక్కులను సాధించుకుంటామని పేర్కొన్నారు

## విద్యార్థుల అవసరాలు తీరుస్తాం

## మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సహకారంతో ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల లో హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి రావడంతో ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏ అవసరం ఉన్న తమకి తెలియజేయవచ్చని అన్నారు. విద్యాబోధన విషయంలో సైతం డిగ్రీ కాలేజిని బడంగ్ పేట్ లో మరొక చోటు కేటాయించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ బ్యాంక్ చైర్మన్ బంగారి బాబు, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, విచార్ విభాగ్ ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, పెద్దబావి బాబు, బద్దం రాము గౌడ్, జెల్ల రమేష్ గౌడ్, శివ కుమార్, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం..!

- జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

క్రైమ్ మిర్రర్/జగిత్యాల జిల్లా బ్యూరో: యాదవుల ఐక్యతకు,సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం నందిపల్లె గ్రామంలోని యాదవ సంఘ భవనం సంఘ సభ్యులు నిర్వహించిన్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గనవేని మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు.అనంతరం గ్రామానికి చెందిన యాదవ సంఘ సభ్యులు మొత్తం 54 మంది సభ్యత్వం నమోద చేసుకున్న వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో.జిల్లా కార్యవర్గ సభ్యులు పన్నాల హరీష్ యాదవ్, దోరగాండ్ల జగన్ యాదవ్, జుర్రు శ్రీనివాస్ యాదవ్ మోతుకు మహేష్ యాదవ్, గడ్డం తిరుపతి యాదవ్,అత్తిని మల్లయ్య, ఎక్కల్ దేవి లక్ష్మన్, ఎక్కల్ దేవి భూమేష్, ఏసాల రాజేందర్,ఎక్కలదేవి, గంగామల్లు ఎక్కల్ దేవి,వెంకటేష్, కారు సుజాత తదితరులు పాల్గొన్నారు.



# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు ఏకం కావాలి


- అగ్రకుల నాయకులకు మింగుడు పడతలేదు
- రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ



సంస్థాన్ నారాయణపూర్%శీ%, అక్టోబర్ 11(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్%శీ% మండల కేంద్రంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు తమ తమ పార్టీ జెండాలు పక్కన పెట్టాలని, అలాగే బీసీ మేధావులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు,బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు, ఈ ఉద్యమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కొన్ని ఏళ్లుగా రాజ్యాన్ని ఏలుతున్నారు రాజ్యాధికారం పొందుతున్నారు పెత్తనం చెలాయిస్తున్నారు అయినా స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం ఇవ్వడంతో అగ్రకుల నాయకులకు కొంతమందికి మింగుడు పడతలేదు.ఈ రిజర్వేషన్లను అమలు పరచడంలో రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు. ఎక్కడ మా చేతుల నుంచి రాజ్యాధికారం చేజారుతుందేమో అన్న దూరాలోచనతో కోర్టులకు ఎక్కడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యేలు మీరే, ఎంపీలు మీరే, ఎమ్మెల్సీ మీరే, జిల్లా చైర్పర్సన్లు అని ఉంటే అవి కూడా మీవే, ఇంకా ఎన్నాళ్లు ఈ రాజకీయ కుట్రలు ఇంకా ఎన్నాళ్లు మోసపూరిత మాటలు మాట్లాడుతారు. ఈ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఆగేవా కోర్టులో కేసుకు ఉసుగులుపే వాళ్ళా మీకున్నది సవితి తల్లి ప్రేమే తప్ప నిజమైన ప్రేమ కాదు. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు రాజకీయ రంగులు పులుముతున్నారు. ఆ మడుగు నుంచి ఈ మడుగు ఈ మడుగు నుంచి ఆ మడుగుకు కప్పలు దొరికినట్లు దుంకి రాజ్యాధికార కుట్రలు చేస్తున్నారు. ఈ చిన్న సర్పంచు వార్డ్ మెంబర్లకే ఇంత రాద్ధాంతం కండ్లమంట ఉంటే రానున్న రోజుల్లో రేపటి తరానికి రాబోయే అధికార పీఠం బీసీలకు రాణిస్తారా.? 5 శాతం ఉన్నవాళ్లు 10% రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు మా బీసీ బిడ్డలు జనాభా ప్రతిపాదన ప్రకారంగా 57% ఉన్న మేము ఇంకా ఎంత రిజర్వేషన్ అనుభవించాలి మీకంటూ మనస్సాక్షి ఉంటే చిత్తశుద్ధి ఉంటే 42 శాతానికి కట్టుబడి ఉండండి తక్షణమే రిజర్వేషన్ అమలు చేయండి. అంతేగాని కాదు కూడదు అంటే ప్రతి ఒక్క బీసీ బిడ్డ మరొక సర్వాయి పాపన్న, ఓ దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ,మరోజ్ వీరన్న,బెల్లి లలిత, అవ్వక తప్పదు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి ఉప్పరిగొని రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తిపల్లి యాదయ్య, బీసీ సంక్షేమ సంఘం మహిళ మండల అధ్యక్షురాలు చరక సత్తమ్మ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తెలంగాణ బిక్షం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైకన్ నరేందర్ యాదవ్, ఉప్పరగొని శేఖర్, కత్తుల కృష్ణయ్య, గణం హరి ప్రసాద్, తదితరులు బిసి ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న



క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహ్ ఆధ్వర్యంలో శని వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం, సోనియా గాంధీ దగ్గర ఆస్కార్ అవార్డు తీసుకోవాలని కుతూహలం తప్ప, బీసీ సమాజానికి సాధికారత కలిగి చేకూర్చాలని ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ కి లేదని నిజంగా బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం, చిత్తశుద్ధి కాంగ్రెస్ కి ఉండి ఉంటే.. ఆ రిజర్వేషన్ కల్పించేందుకు చేపట్టే న్యాయ ప్రక్రియలోనే ఆ చిత్తశుద్ధి కనిపించేదన్నారు. బీసీ రిజర్వేషన్ పై హై కోర్టులో వచ్చిన తీర్పుకి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ వహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రజల్లో నమ్మకం కోల్పోయిందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ కు డిపాజిట్ కూడా వచ్చే పరిస్థితి లేదని, బి ఆర్ఎస్ చేసిన అరాచకాన్ని ప్రజలు మరిచి పోలేదని, గత ప్రభుత్వంలో సర్పంచుల చావులకు కారణమైన బి ఆర్.ఎస్. కు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్ లో ఎందుకు పెట్టలేదు...? అసలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కులాలు ఉన్నాయో, ఎన్ని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యంలో, అధికారంలో స్థానం లేకుండా పోయిందో, తెలంగాణ రాష్ట్రంలో ఏ సామాజికవర్గాలకి రాజకీయ – ఆర్థిక – సామాజిక న్యాయం లోపిస్తుందనే విషయాలను కోర్టుకు చెప్పలేని నిస్సహాయస్థితిలో ప్రభుత్వం ఉండడం వల్లే ఈరోజు బీసీలకు రిజర్వేషన్ దక్కకుండా పోయిందని అన్నారు. గ్రామాలను సైతం గంగలో ముంచిన కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టి బిజెపికి ఓటు వేయాలని వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పకీరు మోహన్ రెడ్డి, నల్గొండ 2వ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, బి జె పి జిల్లా నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బి జె వై ఎమ్ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోలగోని శ్రీకాంత్, యువ మోర్చా మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల లోని శ్రీ రాజరాజేశ్వరి ఏసి ఫంక్షన్ హాల్ లో చిట్యాల సీనియర్ పాత్రికేయులు పెద్ది నరేందర్ కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడల చిన్న మల్లయ్య, పోకల దేవదాస్, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, ఎద్దులపురి కృష్ణ, దేశపాక రాజేష్, కొసనం అశోక్, కోనేటి కృష్ణ, సల్ల రాజు,శ్రీకాంత్ చారి, మెట్టు మనోహర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం



**గండిపేట(క్రైం మిర్రర్):** ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంజనేయులు, విజయలక్ష్మి(25) భార్యభర్తలు. బతుకుదెరువు కోసం కోకాపేట్ గ్రామంలో నివాసం ఉంటూ పనులు చేసుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన భర్త అంజనేయులు పని నిమిత్తం బయటకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి భార్య విజయలక్ష్మి కనిపించలేదు. దీంతో విషయాన్ని ఊరిలో ఉన్న అత్తగారికి తెలిపాడు. ఆచూకీ కోసం చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేసిన ఎలాంటి సమాచారం అందలేదు. ఈ మేరకు నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఎవరికైనా తెలిస్తే 9491039034లో సమాచారం అందించాలని కోరారు.

## రోడ్డు మధ్యలో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగింప జేసిన వట్టినాగుపల్లి బీఆర్ఎస్ నాయకులు బ్యాగరీ విష్ణు, బక్కని సాయిలు



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసుకోని పరిష్కార మార్గాలు చూపిస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగుపల్లి బీఆర్ఎస్ నాయకులు బ్యాగరీ విష్ణు, బక్కని సాయిలు వెల్లడించారు. గ్రామంలోని 2వ వార్డులో రోడ్డుకి మధ్యలో అడ్డుగా కొన్ని సంవత్సరాలుగా ఉన్న ఎలక్ట్రికల్ స్తంభం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. ఈ సమస్యను బస్తీ వాసులు వారి దృష్టికి తీసుకురావడంతో ఏఈతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. దీంతో రోడ్డు మధ్యలో అడ్డుగా ఉన్న స్తంభాన్ని తొలగింపజేసి సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించారు. స్థానిక ప్రజలు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధానమంత్రి ధన్ – ధాన్య కృషి యోజన – రైతు భవితకు నూతన దిక్సూచి



**అనంతపూర్, అక్టోబర్ 11(క్రైమ్ మిర్రర్):** భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు రైతు వెన్నుముక, అలాంటి రైతులు నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు వాటిలో ముఖ్యమైనవి ఉత్పత్తి వ్యయాలు పెరిగినా ఆదాయం నిలకడగా లేకపోవడం, నీటి కొరత, మార్కెట్ అస్థిరత, రుణ భారాలు, పంట వైఫల్యాలు ౹ ఇవన్నీ రైతు జీవితాన్ని అంధకారం చేస్తున్నాయి . ఇలాంటి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 2025 జూలై 16న ఆమోదించిన "ప్రధాన మంత్రి ధన్%-%ధాన్య కృషి యోజన రైతు సంక్షేమ దిశగా ఒక విప్లవాత్మక అడుగు. అక్టోబర్ 11, 2025 నుండి మొదలైన ఈ పథకం దేశ గ్రామీణ వ్యవసాయ దిశను మలచే సామర్థ్యం కలిగి ఉంది. ఆరు సంవత్సరాలపాటు ప్రతి సంవత్సరం ?24,000 కోట్ల భారీ నిధులతో దేశంలోని 100 వెనుకబడిన వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఇది కేవలం పథకం కాదు ౹ భారత రైతు భవిష్యత్తుకు మార్గదర్శకం.

### సమన్వయంతోనే అసలైన విజయం

ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు వేర్వేరు శాఖల్లో విడివిడిగా అమలవుతూ, సమగ్ర ఫలితాలను ఇవ్వడంలో విఫలమయ్యేవి. కానీ ప్రధాన్ మంత్రి ధన ధాన్య కృషి యోజన ఈ పరిస్థితిని పూర్తిగా మార్చుతోంది. 11 మంత్రిత్వ శాఖల 36 పథకాలను ఒకే వేదికపైకి తెచ్చి సమన్వయపరచడం దీని ప్రధాన ప్రత్యేకత. దీని ద్వారా పనులు వేగవంతం కావడమే కాకుండా, ఖర్చు పునరావృతిని నివారించి ఫలితాలు నేరుగా రైతు స్థాయికి చేరేలా చేస్తుంది. వ్యవసాయం, నీటిపారుదల, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక సేవల శాఖల సమిష్టి భాగస్వామ్యం దీన్ని నిజమైన సమగ్ర గ్రామీణ అభివృద్ధి మోడల్గా నిలబెడుతుంది.

### ఎంపిక విధానం

ఈ పథకంలో 100 జిల్లాలు తక్కువ పంట ఉత్పాదకత, తక్కువ పంట తీవ్రత, తక్కువ వ్యవసాయ రుణ పంపిణీ వంటి మూడు శాస్త్రీయ సూచికల ఆధారంగా ఎంపికవుతాయి. ప్రతి రాష్ట్రం నుండి కనీసం ఒక జిల్లా తప్పనిసరిగా ఉండడం వల్ల భౌగోళిక సమతుల్యత సాధ్యమవుతుంది. భవిష్యత్తులో ఇవి "ఆస్పిరేషనల్ అగ్రి జిల్లాలు"గా మారి, ఆధునిక వ్యవసాయం, పంట వైవిధ్యం, నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలవడం లక్ష్యం.

### డిజిటల్ మద్దతు – పారదర్శకతకు పునాది

ఈ పథకానికి బలమైన పునాది – డిజిటల్ పారదర్శకత.

ప్రతి జిల్లాకు డిజిటల్ డాష్‌బోర్డ్, రైతులకు మొబైల్ యాప్, జిల్లా ర్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడుతుంది. 117 పనితీరు సూచికల ( కేపీఎల్ఎస్ ) ఆధారంగా ప్రతి నెల జిల్లా ర్యాంకులు కేటాయించబడతాయి. దీతో జిల్లాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతో పాటు అధికారులు, రైతుల్లో బాధ్యతాభావం పెరుగుతుంది. రైతులు తమ భాషలోనే ప్రభుత్వ పథకాల వివరాలు, మార్కెట్ సమాచారం, పంటలపై నిపుణుల సలహాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోగలరు. ఇది గ్రామీణ భారతాన్ని డిజిటల్ రైతు భారతంగా మార్చే కీలక దిశ.




### రైతుకు ప్రత్యక్ష లాభాలు

- పంట ఉత్పాదకత పెరుగుతుంది
- పంట వైవిధ్యం పెరిగి ఒకే పంటపై ఆధారపడడం తగ్గుతుంది
- నీటిపారుదల, నిల్వ సదుపాయాలు మెరుగుపడతాయి
- చిన్న రైతులకు రుణాల సులభంగా లభిస్తాయి
- పశుసంవర్ధక, మత్స్య, తేనెటీగల పెంపకం వంటి అనుబంధ రంగాలకు ప్రాముఖ్యత పెరుగుతుంది

దీని ఫలితంగా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, "ఆత్మనిర్భర్ రైతు – ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యం సాకారం అవుతుంది.

### అమలులో సవాళ్లు

ఏ పథకానికైనా బడ్జెట్ కన్నా ముఖ్యమైనది అమలు సామర్థ్యం.ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథక విజయాన్ని ప్రభావితం చేసే ప్రధాన సవాళ్లు ఇవి:

- వివిధ శాఖల సమన్వయం – 11 మంత్రిత్వ శాఖల పనితీరు సమతుల్యం కావాలి
- రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధి – రాజకీయ జోక్యాన్ని నివారించాలి
- జిల్లా స్థాయి మానిటరింగ్ – జాప్యం లేకుండా ఉండాలి
- రైతు అవగాహన – డిజిటల్ పద్ధతులపై శిక్షణ అవసరం

ఈ సవాళ్లను అధిగమిస్తేనే ఈ యోజన రైతు జీవితంలో నిజమైన మార్పును తెచ్చగలదు.

### భవిష్యత్ దృక్పథం – సుస్థిర వ్యవసాయ మార్పు

ఈ పథకం కేవలం పంట ఉత్పాదకత పెంపు పథకం కాదుబీఇది ఒక సుస్థిర వ్యవసాయ సంస్కరణ. పర్యావరణ పరిరక్షణ, నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ, సహజ వ్యవసాయం, మార్కెట్ ఆధారిత ఉత్పత్తి %-% ఇవన్నీ దీని అంతరార్థం. ఈ పథకం విజయాన్ని కొలవాల్సింది కేవలం పంట దిగుబడుల్లో కాదు రైతు కుటుంబాల జీవన ప్రమాణాల్లో, అప్పుల తగ్గుదలలో, ఆదాయ స్థాయిలో, మరియు ఆత్మస్థైర్యంలో కూడా చూడాలి. ప్రధానమంత్రి ధన్ – ధాన్య కృషి యోజన భారత వ్యవసాయాన్ని సమగ్రంగా మార్చే సామర్థ్యమున్న పథకం. ఇది కేవలం ప్రాజెక్టు కాదు ఇది ఒక ఆలోచన, ఒక దిశ, ఒక రైతు గౌరవ పునరుద్ధరణ యాత్ర.ఉద్దేశం మంచిదైనా వ్యూహం బలమైనదిగా ఉన్నా, బడ్జెట్ తగినంత ఉన్నా నిజాయితీతో కూడిన అమలు, రైతు భాగస్వామ్యం, నిరంతర పర్యవేక్షణ ఉంటేనే దీని ఫలితాలు బాగుంటాయి . అప్పుడు మాత్రమే "ధన్" (ధనం) – "ధాన్యం" (ఆహారం) అనే ద్వంద్వ శక్తి భారత రైతు జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతుంది. జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# కుండే గణేష్ కు శుభాకాంక్షలు తెలిపిన బోల్గం దివాకర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుడిగా నియమితులైన కుండే గణేష్ ను రాష్ట్ర పార్టీ కార్యాలయంలో యువ నాయకుడు దివాకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో యువ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున విద్యార్థి.. నిరుద్యోగ యువత తరుపున అండగా ఉండి పోరాడాలని సూచించినట్లు చెప్పారు.



# మూడు పూవ్వులు ఆరు కాయలుగా సర్కారు సన్న బియ్యం వ్యాపారం

- హత్నూర మండలంలో జోరుగా రేషన్ బియ్యం అక్రమ రవాణా
- రేషన్ బియ్యం దందా కి అడ్డాగా గోవిందరాజు పల్లి, ఐటిఐ కాలనీ లు
- పట్టించుకోని పౌర సరఫరాల శాఖ అధికారులు
- మూడు పూవ్వులు ఆరు కాయలుగా సర్కారు సన్న బియ్యం వ్యాపారం






**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 11:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని దరిద్రరేఖకు దిగువన ఉన్న ప్రజలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది కాసులకు కక్కుర్తి పడి అమ్మేస్తున్నారు. గతంలో తెల్ల జొన్నల పేరుతో వ్యాపారం చేస్తూ కొంత మంది రేషన్ బియ్యాన్ని కొనేవారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది. అయితే గతంలో దొడ్డు బియ్యం కొని వ్యాపారం చేస్తూ డబ్బులు సంపాదిస్తూ వచ్చిన వారు నేడు వారి పంతను మార్చి ఉల్లిగడ్డ, అల్లం ఎల్లిగడ్డ, అమ్ముతూ గ్రామాలలో సంచరిస్తూ రేషన్ బియ్యాన్ని కొంటూ రైస్ మిల్లులో అధిక రేటుకు అమ్ముతూ దానర్జన చేస్తున్నారు. గతంలో స్థానికంగానే చాలా రైస్ మిల్లులో దొడ్డు బియ్యాన్ని కొని సన్నబియంగా మార్చి రైస్ మిల్లర్లు తన వ్యాపారాన్ని కొనసాగించేవారు. ప్రభుత్వం సన్న బియ్యం చట్టాన్ని తీసుకొచ్చి ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు కడుపు నింపాలని చూస్తుంటే కొంత మందికేటుగాల్లు తమ స్వార్థం కోసం రేషన్ బియ్యాన్ని కొంటూ ఇతర రాష్ట్రాలకు అమ్మేస్తున్నారు. ఈ విషయం అధికారుల కళ్ళముందే జరుగుతున్న పట్టించుకోకపోవడంతొ అక్రమ వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. హత్నూర మండలంలోని గోవిందరాజు పల్లి, ఐటిఐ ముందు గల కాలనీలో రోడ్డు మార్గంలో ఉన్న షట్టర్లలో కిరాయిలకు ఉంటూ రోజువారిగా కొని తెచ్చే రేషన్ బియ్యాన్ని ఒకేసారి పది హేను నుండి 20 క్వింటాల్లా వరకు బియ్యాన్ని సేకరించి అటు జోగిపేటలోని ఓ రైస్ మిల్లులో అమ్ముతు వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మరి వీరంతా ఎక్కడి వారు అని ఆరా తీస్తే భువనగిరి ప్రాంతం నుండి వలస వచ్చి ఆటోలలో జొన్నలమ్ముతాం తెల్ల జొన్నలమ్ముతామంటూ గ్రామాలలో వీధి వీధి తిరుగుతూ ఈ రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. సేకరించిన బియ్యాన్ని రైస్ మిల్లులకుఅమ్ముతూ తమ లాభార్జన కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం పై సంబందిత అధికారులు చర్యలు తీసుకొని పక్కదారి పడుతున్న రేషన్ బియ్యాన్ని అక్రమ వ్యాపారుల దోచుకోకుండా అడ్డుకోవాలని హత్నూర మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు తీసుకోవాలి



**మిర్యాలగూడ, అక్టోబర్ 11 క్రైమ్ మిర్రర్):** అధిక వడ్డీ వ్యాపారుల వద్ద రుణాలు తీసుకుని ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకుల నుంచే రుణాలు పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) సూచించారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ పొదుపు క్రెడిట్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆరో బ్రాంచ్‌ను ఎమ్మెల్సీ శంకర్ నాయక్తో కలిసి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, చిన్న గృహ అవసరాల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు లేదా లోన్ యాప్‌లను ఆశ్రయించకుండా, ప్రభుత్వ అనుమతితో నడిచే బ్యాంకులను ఉపయోగిస్తే నమ్మకంతో పాటు తక్కువ వడ్డీ రేట్లు కూడా లభిస్తాయని తెలిపారు. ఫినో పేమెంట్ బ్యాంక్ తెలంగాణ రీజినల్ హెడ్ ఎస్కే హమీద్ మాట్లాడుతూ, ప్రజలు ఈ సొసైటీలలో సభ్యత్వం పొందడం ద్వారా పొదుపు ప్రాధాన్యతను తెలుసుకుంటూ, తక్కువ వడ్డీకే రుణాలు పొందుతున్నారని తెలిపారు. ఫినో పేమెంట్ బ్యాంక్ ద్వారా కేవలం 100కే సేవింగ్ అకౌంట్ ప్రారంభించుకునే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఖాతా ద్వారా వందరోజుల ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, పీఎం కిసాన్, గ్యాస్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాల సబ్సిడీలను పొందవచ్చని వివరించారు. అదేవిధంగా పొదుపు డిపాజిట్లపై 12 శాతం వరకు వడ్డీ అందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మంత్రాల రుణాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోదిల్ల శ్రీనివాస్, బెజ్జం సాయి, బ్యాంకు క్లస్టర్ హెడ్ రాజేంద్రప్రసాద్, మేనేజర్ వేణు, నరసింహ, శశిధర్, డైరెక్టర్ భూతం చంద్రశేఖర్, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఇళ్లు నిర్మిస్తున్న వ్యక్తిని బెదిరించి రూ.5 లక్షల వసూలు

## మరో ఐదు లక్షల డిమాండ్ చేసిన మాజీ కార్పొరేటర్ అరెస్టు



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డిపై నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. దీంతో పోలీసులు ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదర్షాకోట్ ప్రాంతానికి చెందిన నానాజీ ఇంటిని నిర్మిస్తున్నాడు. దీంతో శ్రీనాథ్‌రెడ్డి అతడిని బెదిరించి రూ.5 లక్షలు వసూళ్లకు పాల్పడ్డారు. మొదట మూడు లక్షల నెట్ క్యాష్, ఒక లక్ష రూపాయలు నూతన డ్రైవర్ సందీప్‌కి ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫార్ చేశాడు. అవేకాకుండా మరో రూ.5 లక్షలు ఇవ్వాలని బెదిరింపులకు దిగినట్లు తెలిపారు. నాలుగు నెలలుగా ఇంటి నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నాడన్నారు. బండ్లగూడ టౌన్ ప్లానింగ్ అధికారులు సామాను తీసుకోని వెళ్లి ఇతని కారులో పెట్టుకోని తిరుగుతున్నారు. దీంతో శ్రీనాథ్‌రెడ్డి బెదిరింపులు భరించలేక బాధితుడు నార్సింగి పోలీసులకు ఫిరప్యాదు చేశాడన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శ్రీనాథ్‌రెడ్డిపై ఎక్స్‌టార్షన్‌తో పాటు పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేశామన్నారు. అయితే హైదర్షాకోట్ యజమాని 160 గజాల స్థలంలో ఇంటిని నిర్మించుకుంటున్నాడు. అనాధికారికంగా 160 గజాల స్థలం సెల్లార్‌తొవ్వాడు, ఈ క్రమంలోనే దీనిపై ఆ యజమానిని బెదిరించి రూ.5 లక్షలు వసూలు చేసుకోగా మరో ఐదు లక్షలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేయడంతో యజమాని పోలీసులను ఆశ్రయించాడు. బండ్లగూడ జాగిరు కార్పొరేషన్ టీపీవో రాకేష్ సైతం ఏమున్నా శ్రీనాథ్ తో సెటిల్ చేసుకోవాలని కావాలంటే అదనంగా ఒక ఫ్లోర్ వేసుకోండి అంటూ ఉచిత సలహా ఇచ్చాడని బాధితుడు నానాజీ పేర్కొన్నారు.



# ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు బీఆర్ఎస్ ముందుంటుంది

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**గండిపేట(క్రైం మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుంటామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ కుమారుడు అశోక్‌ను మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి పరిశీలించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌కి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ కుమారుడు అశోక్‌కి సెంట్రింగ్ పని చేస్తుండగా కాలి వేలికి గాయమై ఇన్‌ఫెక్షన్ అయిందన్నారు. దీంతో కాలును ఉస్మానియా ఆసుపత్రిలో పూర్తిగా తొలగించారన్నారు. ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎలాంటి ఇబ్బందులకు భయపడకుండా ధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



ఆర్థిక సాయం అందే విధంగా మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పారీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డితో మాట్లాడి ఆర్థిక సహాయం అందేటట్లు చూస్తామని వారి కుటుంబ సభ్యులకు బాధపడకుండా ధైర్యాంగా ఉండాలని తెలిపారు. పరామర్శించిన వారిలో బాబుల్‌రెడ్డినగర్ కాలనీకని చెందిన పూజారి నర్సింహ్మా, నామాల రాము, సునీల్, సింహాద్రి, అశోక్‌కుమార్, పూజారి అర్జున్ తదితరులున్నారు.

# బీసీ బిడ్డల్లా హక్కుల సాధనకై ఉద్యమిద్దాం



**గండిపేట(క్రైం మిర్రర్):** బీసీ బిడ్డల్లా హక్కుల సాధనకై అందరం కలిసికట్టుగా ఉద్యమిద్దామని బీసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, బుద్దోలు బాబు, ఆదిత్మ, శివాముదిరాజ్‌లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మట్లాడుతూ వెనుకబడిన తరగతులకు అనుకూలంగా 42 శాతం రిజర్వేషన్ చేయడం హర్షనీయం అని కానీ అందుకు సంబంధించి చేపట్టిన చర్యలు బీసీ బిడ్డలను దగా మోసం చేయడమేనని అన్నారు. అసలు చట్టపరిధి ప్పరకారం రిజర్వేషన్ 50 శాతం(25 శాతం వెనుకబడిన తరగతులకు, 15 శాతం హరిజనులకు, 10 శాతం ఆదివాసులకు) మించకుండా ఉండాలన్న విషయాన్ని తుంగలో త్రొక్కి కన్ను విప్పి 26 సెప్టెంబర్ 2025 రోజున గవర్నమెంట్ ఆర్డర్ 9ని విడుదల చేయడంలో కీలక పాత్ర వహించిన అధికారులు, ప్రజాప్రతినిధులు జవాబు చెప్పవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. 1991 నుంచి ప్రస్తుత తరుణం వరకు ఎన్నో పర్యాయాలు చట్ట సవరణలు చేసిన రెండు జాతీయ పార్టీల ప్రజాపాలకులు రిజర్వేషన్ 50 శాతాన్ని సవరణ చేసి ముందుకు సాగక, 2011 సెన్సెస్తో పాటు కుల వర్గీకరణ చేయకుండా 2025 రాష్ట్ర సర్వేలో సంబంధిత అనుకూల వ్యవహారాన్ని చేపట్టక పోవడం అధికారుల, ప్రపజాప్రతినిధుల నిర్లక్ష్య ధోరణికి పరాకాష్టాగా ఉందదన్నారు. తత్ పరిణామంగా వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతి ఒక్కరూ మనోవ్యధకు గురి కావడానికి కారణ బూతులైన జాతీయ పార్టీలు రెండు చేసిన దగా మోసానికి బీసీ బిడ్డలుగా ఐక్యమై వారికి బుద్ధి చెప్పే సమయం అసన్నమైందన్నారు. సంబంధిత విషయమై ఆలోచన, అవగాహన లేకుండా 42 శాతం రిజర్వేషన్ చేయడం వెనుకబడిన తరగతుల వారికి వెన్నుపోటుగా భావించడంతో పాటు ఇందుకు సంంబంధించిన వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన అధికారులు, ప్రజాప్రతినిధులు వెనకబడిన తరగతులకు చెందిన అన్ని వర్గాల వారికి ఆశాభంగం కల్పించినందుకు పరిణామంగా వెంటనే తమతమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.



## రైతులకు శుభవార్త.. అట్టహాసంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం!

నల్లగొండ జిల్లాలో వానకాలం ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధమైంది. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు అట్టహాసంగా ప్రారంభమవుతున్నాయి. పిఎసిఎస్, సెర్ప్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. చెట్ల చెన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం తాజాగా కనగల్లు మండల పరిధిలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఓపెన్ అవుతున్నాయి. అందులో భాగంగా చెట్ల చెన్నారంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ సీనియర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సీఈఓ ఎస్ రామచంద్రారెడ్డి ప్రారంభించారు. రైతులకు ఇబ్బందిగా లేకుండా నిర్ణీత తేమశాతం ఉన్నదాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం కాంటాలు పెయిన్ ఉన్నట్లు వెల్లడించారు. వీలైనంత త్వరగా రైతుల ఖాతాల్లో దాన్ని డబ్బులు పడేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ వేడుకలో పిఎసిఎస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## యోగ మెడిటేషన్ తో సంపూర్ణ ఆరోగ్యం

**ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యోగ టీచర్ పల్లపు బుద్ధుడు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రతిరోజూ యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యోగ టీచర్ పల్లపు బుద్ధుడు తెలిపారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని బీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో ఆయన శనివారం యోగాసనాలు %-% మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. వాటి ప్రాముఖ్యత తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ ఆసనాలు, శ్వాసాభ్యాసాలు నేర్చుకున్నారు. ఈసందర్భంగా బుద్ధుడు మాట్లాడుతూ "ప్రతీ ఒక్కరూ యోగ మరియు ధ్యానం (మెడిటేషన్) ను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగతో శరీరం ఆరోగ్యవంతంగా, ధ్యానంతో మనస్సు ప్రశాంతంగా మారుతుందన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించడంతో పాటు అవసరమైన ఆత్మబలం, ఆనందానికి మూలం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి సహకరించిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ కంభంపాటి ప్రసాద్, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్ మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, స్వామి, శివ, లక్ష్మణ్, రాము మరియు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ లోని బొటానికల్ గార్డెన్ కు కొత్త కళ - ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య






**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్లోని సుమారు 46 ఎకరాలలో నెలకొల్పిన బొటానికల్ గార్డెన్ గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురై నిరుపయోగంగా మారింది ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. గత 50 సంవత్సరాల క్రితం విశ్వవిద్యాలయంలో స్థాపించిన బొటానికల్ గార్డెన్ ఒకానొక సందర్భంలో ఎన్నో ప్రముఖ చలన చిత్రాలు తీయడానికి ఉపయోగపడింది. అంతేకాకుండా, ప్రముఖ నటులైన కమలహాసన్, సావిత్రి, వాణిశ్రీ,విజయశాంతి తదితరులు వివిధ చలనచిత్రాల షూటింగ్లలో పాల్గొన్న ఘనత ఈ బొటానికల్ గార్డెన్ కు ఉంది. అదే విధంగా, ఎంతోమంది పీజీ, పీహెచ్డీ విద్యార్థులు, మా శాస్త్రవేత్తలు ఎన్నో రకాలైన పరిశోధనలు చేయటానికి నిలయమైనది. అలాంటి చరిత్ర గల బొటానికల్ గార్డెన్ గత 15 నుంచి 20 సంవత్సరాల నుండి పూర్తి నిర్లక్ష్యానికి గురై మూసివేయబడి సందర్శకులకు, విద్యార్థులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని గుర్తించిన ప్రస్తుత యూనివర్సిటీ యజమాన్యం గత సంవత్సర కాలం నుండి బొటానికల్ గార్డెన్ యొక్క పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడానికి నడుం బిగించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 7, 2025న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ బొటానికల్ గార్డెన్ నుండే వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే రోజు సుమారు మూడు ఎకరాలలో హెచ్ఎండిఏ సహకారంతో 1500 వివిధ రకాలైన అటవీ జాతి మొక్కలను నాటడం జరిగింది. దీనికి కొనసాగింపుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రముఖ పర్యావరణ పరిరక్షణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నిర్మాణ్ తో పాటు, వివిధ కార్పొరేట్ సంస్థల సిఎస్ఆర్ గ్రాంట్ల సహకారంతో ఈ విశ్వవిద్యాలయంలోని బొటానికల్ గార్డెన్ తో పాటు ఇతర ఖాళీ ప్రదేశాలలో కూడా అటవీ మరియు సాంప్రదాయేతర పండ్ల మొక్కలను నాటించే కార్యక్రమం విస్తృతంగా చేపట్టింది. దీనిలో భాగంగా ఈరోజు బొటానికల్ గార్డెన్లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీ అయిన ఆర్సిజియం సహకారంతో నిర్మాణ్ సంస్థ, విశ్వవిద్యాలయం వివిధ ఔషధ మొక్కల వనం ఏర్పాటు లో భాగంగా 10,000 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి తో పాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, వర్సిటీ ఉన్నతాధికారులు, ఆగ్రో ఫారెస్ట్రీ విభాగాధిపతి మరియు ఆర్సిజియం ప్రతినిధులు మనిదీప, సుజిత, మరియు నిర్మాణ్ సంస్థ నుండి మయూర్, తిరుపతి పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం సిబ్బంది, విద్యార్థులు, ఆర్సిజియం వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సత్వర చర్యలు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ అధికారులు వెల్లడించారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు ఎస్ఈ, ఈఈ, డిప్యూటీ ఈఈ, ఏఈలు అసోసియేషన్ అభ్యర్థుల వినతి మేరకు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌పార్మర్ల లోఓల్టేజీ, ఇతర లోపాల గురించి స్థానిక ప్రజలు వారికి వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ఈ రెండు ట్రాన్స్‌పార్మర్ల కెపాసిటిని వెంటనే పెంచుతామని హామీ ఇచ్చారు. కరెంటు తీగలకు అడ్డంగా ఉన్న చెట్లని తీసేసి రెండు ట్రాన్స్‌పార్మర్ల దగ్గర ఉన్న చెట్లను తీసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే సిబ్బంది అంతా ఆ కార్యక్రమాలను పూర్తి చేశారు. త్వరలోనే హై కెపాసిటీ ట్రాన్స్‌పార్మర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కేతిరెడ్డి మల్లారెడ్డి, కాలనీ అధ్యక్ష, కార్యదర్శి, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# నెక్నాంపూర్ సరస్సులో హైసింత్ తొలగింపు పనులను పరిశీలించిన మున్సిపాలిటీ అధ్యక్షులు జితేందర్



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ సరస్సులోని హైసింత్ తొలగింపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మున్సిపాలిటీ అధ్యక్షులు జితేందర్ మేరుగు(జిత్తు) అన్నారు. శనివారం ఈ పనులను ఆయన అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. హైసింత్ పెరుగుదలను చంపడానికి ఒక ప్రక్రియను కూడా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నామని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ అన్నారు. 69వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్స్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ్యాన్ని శనివారం శివరాంపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ నెల 9,10,11వ తేదీలు మూడు రోజుల పాటు రాజేంద్రనగర్ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్%-%14, 17 బాలుర బాలికల టోర్నమెంట్‌ను నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతుల ప్రధానోత్సావన్ని నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 210 టీమ్స్ వివిధ క్రీడల్లో పాల్గొనారు. క్రీడలలో పాల్గొని ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులను జోనల్ స్థాయికి ఎంపిక చేశారు. జోనల్ స్థాయి పోటీలు ఆదివారం నుంచి శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని జోనల్ సెక్రటరీ గాంగ్యనాయక్ తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీనునాయక్, ఆదర్శ విద్యాలయ చైర్మన్ శ్రావణ్‌కుమార్, పాఠశాల అభివద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్‌రెడ్డి, పీఆర్‌టీయూ అధ్యక్షులు కడుమూరి సుదర్శన్, ఎస్‌టియూ అధ్యక్షులు కామిశెట్టి వెంకటయ్య, యూటీఎఫ్ అధ్యక్షులు యాదగిరి, ఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు జనార్ధన్‌చారీ, డీపీలు జ్యోతి, రంగారెడ్డి, బాలస్వామిరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.